తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



# భక్తిశ్రద్ధలతో జ్వాలా తోరణం

**నడిగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జ్వాలా తోరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. జ్వాలా తోరణం కింద నుండి మూడుసార్లు తిరిగారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు జ్వాలా తోరణ ప్రాధాన్యతను తెలియజేశారు. పలువురు భక్తులు ఈ సందర్భంగా స్వామి వారికి నూనెను సమర్పించారు. శివుడు అభిషేక ప్రియుడు కావడంతో అంతకు ముందు పెద్ద ఎత్తున అభిషేకాలు చేపట్టారు. జ్వాలా తోరణాన్ని భక్తులు కన్నులవిందుగా తిలకించారు.

# కలకోవలో గ్రామసభ

**మునగాల, నవంబర్ 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సోమవారం సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, లబ్దిదారుల ఎంపికపై సమావేశంలో చర్చించారు. లబ్దిదారుల ఎంపికలో తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గన్నా భవాని నర్సింహరావు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సింగిల్‌విండో డైరెక్టర్లు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు

**తిరుమలగిరి నవంబర్ 07 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో, మున్సిపాల్టీకేంద్రంలో ఘనంగా కార్తీక సోమవారం రోజు శివాలయం సందడిగా మారింది. కార్తీక పౌర్ణమి మంగళవారం చంద్రగ్రహణం ఉండటంతో సోమవారం నాడే భక్తులు ఆలయాలకు తండోపతండాలుగా వచ్చారు. మహా శివునికి అభిషేకాలు, అర్చనలతో ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేకువ జామునుండే శివాలయాలకు రావడంతో సందడిగా మారింది. కార్తీకమాసం సోమవారం, కార్తీక పౌర్ణమి మంగళవారం గ్రహణం ఉండటం వలన సోమవారంరోజు భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త బుక్క లక్ష్మయ్య, చికుళ్లపల్లి శ్రీను, కామిశెట్టి శ్యామ్, రమేష్, ఆలయ పూజారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సేవలు అభినందనీయం

**తిరుమలగిరి నవంబర్ 07 ప్రభాతవార్త** తిరుమలగిరి మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తాటిపాముల ప్రాథమిక పాఠశాల లో సంఘం మండల కార్యదర్శి బన్వరి నర్సయ్య సునిత దంపతులు దాతలు ఇచ్చిన టై, బెల్ట్ బ్యాడ్జిలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన మంచి పనులే ప్రజల మనసులో కలకాలం నిలిచిపోతాయన్నారు. విద్యార్థులకు అందించిన చిన్నపాటి వస్తువైనా వారు పెద్దయ్యే వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీను, ఆ సంఘం రిటైర్డ్ విద్యాధికారి టి.కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, మందడి పద్మారెడ్డి, నాగేశ్వరరావు, కాంతారెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎం.సుదర్శన్‌రావు, సత్యనారాయణ, జి.నర్సయ్య, ఎన్.సుజాత, కృష్ణమాచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జ్వాలా తోరణం, పల్లకీసేవ ఉత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 07 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా జ్వాలాతోరణం, పల్లకీసేవ ఉత్సవం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్సవం, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, భజనలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నర్సింహారెడ్డి, కొండారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, దాతలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపాల్టీని ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతా..

- **పట్టణ ప్రగతితో పట్టణాలు అభివృద్ధి**
- **ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 07 ప్రభాతవార్త**



పట్టణ ప్రగతితో పట్టణాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రదాత, శాసన సభ్యులుశానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అనంతరం గాంధీపార్క్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ మునుగోడు ప్రజల తీర్పు బిజెపికి బుద్ధి తెచ్చేలా ఉందన్నారు. వ్యక్తి ముఖ్యమా, అభివృద్ధి ముఖ్యమా అంటే అభివృద్ధి వైపే ప్రజలు చూశారు. ఉప ఎన్నికలు వచ్చిన తర్వాతనే హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పరుగులు పెట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా సిఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి సహాయ సహకారాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాయన్నారు.

# స్కానింగ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం

- **ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్ నవంబర్ 07 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలకు డయాగ్నస్టిక్, స్కానింగ్ సేవలు అందించడం అభినందనీయమని శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్ రోడ్డు మేఘనహాస్పటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌షైన్ డయాగ్నస్టిక్ అండ్ స్కానింగ్‌సెంటర్‌ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పుడు హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలు ఇలాంటి స్కానింగ్ సెంటర్లులేక దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు హుజూర్‌నగర్‌లో కూడా మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన క్లినిక్‌తో సరైన వైద్య సదుపాయాలు అందించి ప్రజలను కాపాడాలన్నారు. అన్ని రకాల వైద్యశాలలతో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన ఆలయాలు



**నేరేడుచర్లటౌన్ నవంబర్ 07 ప్రభాతవార్త**

కార్తీకమాసం సోమవారం కావడంతో నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి మంగళవారం అయినప్పటికీ ఆలయాలు త్వరితగతిన మూసివేయాల్సి వస్తున్నందున మహిళలు వేకువ జాముననే పుణ్య స్నానాలు చేసి కార్తీక దీపాలు వెలిగించడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం దీపాల వెలుగు తో నిండిపోయింది. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో కూడా అత్యధిక సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించడంతో రోజంతా ఆలయం కోలాహలంగా కనిపించింది. ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు

# టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియే

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 07 ప్రభాతవార్త**



రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీనే ప్రత్యామ్నాయ పార్టీ అని పట్టణ బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయన సోమవారం నేరేడుచర్ల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి భారీ ఎత్తున ఓట్లు వేసి కెటిఆర్‌కు, టిఆర్ఎస్ పార్టీకి ముచ్చమటలు పట్టించారని పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల ఫలితాలను గమనిస్తే జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి జగదీష్‌రెడ్డి టిఆర్ఎస్‌కు ఓటు వేయకపోతే ప్రభుత్వపథకాలు రద్దు చేస్తామని బెదిరించి ఓట్లు వేయించుకోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాక్సిన్

**తిరుమలగిరి నవంబర్ 07 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు ధనుర్వాతం, డిఫ్తీరియా జబ్బులు రాకుండా ముందస్తుగా సోమవారం టిడి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, మహిళ హెల్త్ వర్కర్ లలిత, మాధవి, ఆశా వర్కర్, ప్రధానోపాధ్యాయులు వెంకటి, అశోక్‌రెడ్డి, వాసుదేవమూర్తి, జి.మురళి, మల్లికార్జున గౌడ్, అనితకుమారి, ఎస్‌కె.జానీబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి నవంబర్ 07 ప్రభాతవార్త**



ఈ నెల 12 నుండి 15 వరకు బీహార్ ముజాఫర్‌లో జరిగే ఎం సిపిఐయు జాతీయ 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగూరి రమేష్ మాట్లాడుతూ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, తన్నీరు రాంప్రభు, పత్తేపురం యాదగిరి, మచ్చ సోమనారాయణ తదతరులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్‌కు సెలవు

**తిరుమలగిరి నవంబర్ 07 ప్రభాతవార్త** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం తిరుమలగిరి మార్కెట్ కార్యాలయానికి సెలవు ప్రకటించామని మార్కెట్‌కార్యదర్శి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారస్థులు, కార్మికులు, రైతు సోదరులు మార్కెట్ కార్యాలయానికి సెలవు రోజుల్లో రైతులు ఎలాంటి సరుకులు మార్కెట్‌కు తీసుకు రాకూడదన్నారు. తిరిగి 9వ తేది బుధవారం ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే మార్కెట్ గేటు తీయబడుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన కేంద్ర బృందం

**కోదాడ రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త**



జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో జరుగుతున్న పథకాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి, అమలు తీరును తెలుసుకొనుటకు 15వ కామన్ రివ్యూ కమీషన్ తరపున డాక్టర్ జ్యోతి రావత్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ఆరోగ్య బృందం జిల్లాలోని కోదాడ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించింది. వివిధ పథకాల గురించి క్షుణ్ణంగా లబ్దిదారులతో మాట్లాడారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న స్పెషాలిటీ సేవలను తెలుసుకున్నారు. కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడి పథకాల తీరును తెలుసుకున్నారు. మాస్ సభ్యులతో మాట్లాడారు. డాక్టర్ జ్యోతి రావత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. అత్యుత్తమ సేవలు రోగులకు అందించినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి రోగుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, వారికి మాత్రలు పంపిణీ చేయాలని కోరారు. రోగి వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారుల బృంద సభ్యులు డాక్టర్లు అమీన్, తపస్, గౌరవ్, రాష్ట్ర అధికారుల బృంద సభ్యులు డాక్టర్ రామకృష్ణ, జెవి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజిని, డిప్యూటీ డిఎంహెచ్‌వోలు డాక్టర్ నిరంజన్, డాక్టర్ హర్షవర్ధన్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయ, అంజయ్య, వీరయ్య, కిరణ్, భూతరాజు సైదులు, యాదగిరి, థామస్, అరుణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత యంత్రాలను అడ్డుకోవాలి

**కోదాడ రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త**



వరి కోతల్లో యంత్రాలు ప్రవేశించడంతో వ్యవసాయ కూలీలకు వరి కోతలో 70 రోజుల పనిదినాలు కోల్పోయి పనులు లేక పస్తులుండాల్సి వస్తుందని, వ్యవసాయ కూలీల పొట్ట కొడుతున్న వరి కోత యంత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కాపుగల్లు గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 5వ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులతో వ్యవసాయ కూలీలకు పని దినాలు పడిపోతున్నాయని తద్వారా ఉపాధి కోల్పోయి అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ. 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యంత్రాలను అడ్డుకోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో కూలీ, భూమి, ఉపాధి చట్ట రక్షణకై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి, ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, జిల్లా బోసు, ఎస్‌కె రంజాన్‌భీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీ అధ్యక్షురాలిగా పిడమర్తి విజయ, ప్రధాన కార్యదర్శిగా రొంజ గోపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రజలది సరైన తీర్పు





**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 07 ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికలలో ప్రజలది సరైన తీర్పు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపికి అమ్ముడుబోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. గతంలో సిపిఐ ఇచ్చిన తోడ్పాటును మరిచి ఓడిన వెంటనే విమర్శలు చేయడం నీతిమాలిన చర్య అన్నారు.మతోన్మాద బిజెపికి బుద్ధి చెప్పేందుకే సిపిఐ టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిందన్నారు. లౌకిక శక్తులను ఏకం చేసి బిజెపిని ఓడించడంలో సిపిఐ చురుకుగా పాల్గొన్నదన్నారు. బిజెపికి గుణపాఠం నేర్పిన మునుగోడు ప్రజలకు సిపిఐ తరపున విప్లవాభివందనాలు తెలియజేశారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**కోదాడ టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త**



విద్యార్థులు ఆదర్శవంతమైన నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సమాజంలో భాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ ప్రధమ సంవత్సరం విద్యార్థుల కోసం ఒయాసిస్ మీసాల్ ప్రాజెక్టు ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయిలో ఆశావహ దృక్పథంతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు మూడు దశల ద్వారా ఎంపిక అవుతారని మిశాల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామారావు, రాజు, అధ్యాపకులు సత్యవాణి కుమారి, నిర్మల, శ్రీదేవి, శ్రీలక్ష్మి, సుమలత, స్వప్న, నాగయ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కోదాడ టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ గుంటి రఘునాధస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పల్లకిసేవ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మహా జ్వాలాతోరణం నిర్వహించారు. స్వామి వారి పల్లకితో జ్వాలా తోరణం నుండి వెళితే పాపాలు తొలగిపోవడమే కాక కోరుకున్న కోరికలను స్వామి వారు నెరవేరుస్తారని ప్రజల నమ్మకమని వేద పండితులు పేర్కొన్నారు. శివమూర్తి విగ్రహానికి పూలతో దీనాలతో అలంకరించారు. కాగా దీపాల వెలుగులో ఆలయం మెరిసిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఆధారపు మధుసూదన్‌రావు, గంధం పాండురంగారావు, మాదాల మహాలక్ష్మి, కార్యనిర్వాహక సభ్యులు సేకు శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, ఈవో వెంకట చలపతి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

**అనంతగిరి, నవంబర్ 7 ప్రభాతవార్త**



నైట్ డ్యూటీకి వెళ్తూ మార్గమధ్యలో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాపసాని సంతోష్‌కుమార్(25) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టిఆర్ జిల్లా ముక్త్యాల గ్రామ సమీపంలో గల రాక్ కెమికల్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసేందుకు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో అనంతగిరి వద్ద గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు వారు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో కొంత కాలం క్రితం సంతోష్‌కుమార్ తల్లి చనిపోయిన భాదను మరువక ముందే అదే ఇంట్లో సంతోష్ మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇతనిపై ఆధారపడి తండ్రి జీవిస్తున్నందున అతను ఉద్యోగం చేస్తున్న కెమికల్ కంపెనీ యాజమాన్యం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వయస్సుకు వచ్చిన యువకుడు గుండెపోటుతో మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా గురు పూజా కార్యక్రమం

**అనంతగిరి, నవంబర్ 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం గురు పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అచల పరిపూర్ణానంద శిలివేరు సైదయ్య, లక్ష్మీనర్సమ్మ గురువుల పాదుకాపూజ వారి శిష్యులు నిర్వహించారు. గురు గీతా మందిర కార్యనిర్వాహణ అధికారి సముద్రాల రామారావు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో శిలివేరు లింగమూర్తి అధ్యక్షత వహించగా ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలకమూడి విశ్వేశ్వర్‌రావు, గురువులు కంబాల శ్రీనివాస్, చామకూరి సైదయ్య, పలువురు పాల్గొన్నారు. గురు గీతా మంది కోశాధికారి శిలివేరు ప్రమీల, వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# ఆలయాల్లో ఘనంగా అభిషేకాలు

**నడిగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త**



కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. దీపాలను వెలిగించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. రెండవ కార్తీక సోమవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక భజనలు నిర్వహించారు. వేణుగోపాలపురం, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, రామచంద్రాపురం, సిరిపురం గ్రామాల్లోని పలు ఆలయాల్లో అభిషేకాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మునుగోడు, నవంబర్ 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చొల్లేడు గ్రామానికి చెందిన గొల్లబొడ్డు లక్ష్మమ్మకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 52 వేల చెక్కును సోమవారం గ్రామ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు, ఎంపిటిసి వనం నిర్మల యాదయ్యలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోదాల శంకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగపాక ఏసు, టిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక అధ్యక్షుడు కట్కూరి శంకర్, మాజీ గ్రామశాఖ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముప్పా వెంకట్‌రెడ్డి, జెనిగల సత్తయ్య, మాజీ గ్రామ ఉపాధ్యక్షుడు వంగూరు శంకర్, బైరుగొండ శంకరయ్య, వంగూరు అంజయ్య, ఉడుగుండ్ల రాములు, బైరుగొండ యాదయ్య, ముక్కామల లింగయ్య, కొత్త నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగానే ఉంటూ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా: రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు, నవంబర్ 7 ప్రభాతవార్త** స్థానికంగా ఉంటూ ప్రతి గ్రామంలోని కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చి బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కార్యకర్తల్లో ధైర్యం నింపారు. సోమవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ వ్యాప్తంగా వచ్చిన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్నో ఒత్తిళ్లకు, బెదిరింపులకు పాల్పడినా కూడా అవన్నీ తట్టుకుని నా కోసం నిలబడిన ప్రతి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ జరగని విధంగా కనీవిని ఎరుగని రీతిలో ఒక యుద్ధ వాతావరణంలో జరిగి౦దని, ప్రజలు చాలా ఆసక్తిగా గమనించారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినందుకే ప్రజాక్షేత్రంలోకి వెళ్లాల్సి వచ్చిందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడ చెబుతామనే ఉద్దేశ్యంతోనే మేము ఎక్కడ ప్రచారం చేసినా అడ్డుకోవడం జరిగిందన్నారు. అయినా సరే బిజెపి కార్యకర్తలు చాలా కష్టపడ్డారన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ మీడియా ద్వారా ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు చాలా మంది నా గెలుపు కోసం సపోర్టు చేశారన్నారు. ఏరోజైతే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తాను కలిశానో ఆ రోజే ముఖ్యమంత్రి కెసిఆర్ అలర్టు అయ్యారని, ఆ రోజు నుండి నేటి వరకు పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి ఇబ్బందులు పెట్టాడన్నారు. అధికార యంత్రాంగం మునుగోడులో దొడ్డిదారిన గెలవాలని సకల ప్రయత్నాలు చేశారన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, ప్రజల మైండ్ డైవర్టు చేయడానికి కెసిఆర్ కొత్త డ్రామాకు తెరలేపాడన్నారు. అమ్ముడుపోయే చరిత్ర ఉన్నోళ్ల అవినీతి చేసేవాళ్లను బిజెపి ఎప్పుడూ తీసుకోదన్నారు. పోలీసులు కూడా ఏకపక్షంగా టిఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించారని, ప్రతి ఒక్కరినీ ఆఫీసర్ల నుండి కింద స్థాయి సిబ్బంది వరకు డబ్బులతో కొనేశాడని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. పార్టీ మారినా ఈ ప్రాంత అభివృద్ధి కోసమే రాజీనామా చేశానని నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల గైర్హాజరు

**సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం**

**మునుగోడు, నవంబర్ 7 ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి 13 మంది ఎంపిటిసిలకు గాను ఏడుగురు, 27 మంది సర్పంచ్‌లకు గాను ఏడుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. అదే రీతిలో మండల స్థాయి అధికారులు కూడా సమావేశానికి గైర్హాజరయ్యారు. తమకు బదులుగా కింది స్థాయి సిబ్బందిని సమావేశానికి పంపించారు. ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదా అన్న చందంగా మారింది. మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను సభ ద్వారా ఉన్నతాధికారులు నుండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ప్రతి మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు తెచ్చిన చేతిరాత నివేదికలు మార్చుకోవాలని ఇప్పటికే పలుమార్లు చెప్పినా అధికారులు తీరు మార్చుకోకపోవడం పట్ల ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా కింది స్థాయి సిబ్బందిని పంపించడం పట్ల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్‌పర్సన్ నారబోయిన స్వరూపా రాణి రవి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు కింది స్థాయి సిబ్బంది పొంతన లేని సమాధానాల పట్ల సభలో ప్రజాప్రతినిధులు విస్మయం వ్యక్తం చేశారు. దీంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదంటున్నారు. మండలంలోని రావిగూడెం, వెల్మకన్నె గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు వారి గ్రామాల సమస్యలు పరిష్కారం కావడం లేదని, పదే పదే అన్ని శాఖల అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో అభివృద్ధికి కొంత మంది ప్రజాప్రతినిధులు నిధుల గురించి అధికారులను అడగగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయకపోతే మేము ఎక్కడి నుండి తేవాలని మండల అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఐక్యంగా ఉండి సర్వసభ్య సమావేశాలు సజావుగా జరిగేలా కృషి చేయాలని మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంతవీణ, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, ఎంపీవో కుంభం సుమలత, ఏవో శ్రీనివాస్‌గౌడ్, శ్వేత, సురేష్‌కుమార్, ప్రజాప్రతినిధులు గుర్రం సత్యం, చల్లమల్ల వెంకట్‌రెడ్డి, గుర్రాల పరమేష్, మిర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీకమాసోత్సవాలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త**



హరిహరులకు ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీకమాసోత్సవాలను నార్కట్‌పల్లి పట్టణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిరోజు ప్రాత:కాల మరియు ప్రదోష కాల పూజలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయం ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఆచరించి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భజనలతో భక్తిశ్రద్ధలతో పూజార్చనలలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో హరిహరుల నవవిధ భక్తి రూపాలలో పూజిస్తే గత జన్మ పాపాలు కూడా తరిగిపోయి మోక్షానికి మార్గాలను సుగమం చేస్తుందని ఆలయ అర్చకులు వివరించారు. కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఆలయ కమిటి సభ్యులు, పద్మ, వనజ, సుజాత, నాగమణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన

**నార్కట్‌పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలు, ర్యాగింగ్‌లు వంటి చట్ట విరుద్ధమైన సంఘటనలు వాటిపై అమలులో ఉన్న చట్టాలపై విద్యార్థి దశనుండే అవగాహన కల్పించాలనే జిల్లా న్యాయ సేవాధికార సంఘం ఆదేశానుసారం మండలంలోని గోపలాయిపల్లి , చిన్ననారాయణపురం, చౌడంపల్లి, కొండపాకగూడెం, ఔరవాణి , బ్రాహ్మణవెల్లంల గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో అవగాహన సదస్సులు మరియు చట్టాలను గౌరవించడానికి ప్రతిజ్ఞ చేయించారు పారాలీగల్ వాలంటీర్లు. కార్యక్రమాలలో వాలంటీర్ పులిజాల రమేశ్ మరియు ఇతర సభ్యులు, పాఠశాలల హెడ్మాస్టర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలి: లింగంగౌడ్

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త**



జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషను ్ల 50శాతం పెంచాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి విద్య, ఉద్యోగరంగాలో ్ల 103 రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన ్లను అమోదించడం శుభపరిణామన్నారు. అదే స్ఫూర్తితో జనాభా దామాషా ప్రకారం బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజియాదవ్, జానపాటి రవి, రామచంద్రు, నరిసింహ్మా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వార్డుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**-మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్**

**మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం ఎలక్ట్రికల్ విభాగం ఉద్యోగ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి ఏర్పాటులో ఎదురవుతున్న సమస్యలు గురించి తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కొన్ని ఏరియాల్లో నిరంతరం వెలుగుతున్న విషయం గురించి సిబ్బందిని విచారించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, డిఈ సాయిలక్ష్మి, ఎఇ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**త్రిపురారం, నవంబర్ 7 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సోమవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలో అనుముల అన్నపూర్ణమ్మ, సునిత, నాగులమీరా, వరలక్ష్మి తదితరులకు రూ.3లక్షల 14వేల విలువ గల చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్, కామెర్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వాములకు అన్నదానం

**-మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి**

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త**



కార్తీకమాస సందర్భంగా ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో అయ్యప్పస్వామి అలయంలో మాలదారులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం 8వ రోజుకు చేరింది. సోమవారం స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండల ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావులు ప్రారంభించారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల హన్మంతరెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి , పెద్ది శ్రీనివాస్‌గౌడ్, చిట్టిబాబు, బాసాని గిరి, పత్తిపాటి నవాబ్, పూనాటి లక్ష్మినారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, వజ్రం, అంజనేయరాజు, నాగరాజు, సర్పంచ్ శంకర్‌నాయక్, చీన్యానాయక్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అయుర్వేద వైద్యంతో వ్యాధులు నయం:

**డాక్టర్ శ్రీనివాస్**

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త**



అయుర్వేద వైద్యంతో దీర్ఘకాల వ్యాధులు నయం చేసుకోవచ్చని బోధి ధర్మ అయుర్వేద వైద్యసేవా సమితి డాక్టర్ పండిట్ శ్రీనివాస్ సోమవారం పేర్కొన్నారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా ఈనెల 9న సహజ రోగ నిరోధక శక్తినిచ్చే పౌర్ణమి పాయసాన్ని పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కార్యాలయంలో రోగులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**నకిరేకల్, నవంబర్ 7 ప్రభాతవార్త** నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన అర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ మరియు ఇడబ్ల్యూయస్ ఇతరులు కూడా సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్‌కానిస్టేబుల్, ఫిజికల్ టెస్ట్ మరియు మెయిన్స్ కోచింగ్ కొరకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రం ద్వారా కోచింగ్‌ను అందించనున్నట్లు జిల్లా టిఎస్ బిసి ఉపాధి నైపుణ్య అధికారి కె.విజయ్‌కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ అర్హులైన బిసి, ఇటిసి, యస్సి మరియు యస్టి అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ధరఖాస్తు చేయుటకు ప్రిలిమినరీ అర్హత సాధించిన అభ్యర్థులు తేది: 10.11.2022 వరకు పొడిగించడము జరిగినదన్నారు. నేరుగా బిసి స్టడీ సర్కిల్ నందు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు.

# నేటి నుంచి తవక్లాపూర్‌లో బిఎస్ఎన్ఎల్ సేవలు

**డిండి, నవంబర్ 7 ప్రభాతవార్త**



తవక్లాపూర్ గ్రామంలో ప్రజలు సిగ్నల్ రాక చాలా కాలం నుండి ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ గ్రామానికి ఖచ్చితంగా సిగ్నల్ కావలని నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు బిఎస్ఎన్ఎల్ సంస్థలకు తెలియజేసి నల్లవెల్లి రాజేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలో టవర్‌ను ఏర్పాటుచేశారు. ఈమేరకు తవక్లాపూర్ గ్రామ సర్పంచి వంకేశ్వరం అలివేలు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు డిజిఎం రవిప్రసాద్, ఎజిఎంలు అంజయ్య,జీవన్‌కుమార్ , జిఎస్ఎం అనిల్, ఎస్‌డిఇ అనిల్, ప్రభాకర్, గ్రామ ప్రజలు వంకేశ్వరం వెంకటయ్య,రేణయ్య ప్రేమయ్య, రాజేష్, గోవర్ధన్, ప్రభాకర్' శ్రీను, గణేశ్వర్ రావు,అంజనేయులు శిరిషావలి,లాలు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# పచ్చదనం పరిశుభ్రత

**డిండి, నవంబర్ 7 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని దొంతినేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత అనే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఏబీవీపీ కమిటీ అధ్యక్షురాలు బద్దుల పల్లవి, అంజలి రేణుక ,అనిల్ కార్తిక్ శేషు సాయి రాఘవేంద్ర రాహుల్ నితిన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటమయ్య గుడికి ఎంపి కోమటిరెడ్డి విరాళం

**కట్టంగూర్, నవంబర్ 7 ప్రభాతవార్త**



భువనగిరి పార్లమెంటు సభ్యు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మండలంలోని ఈదులూరు గ్రామంలోని కాటమయ్య గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు అందించారు. ఈమేరకు గ్రామస్తులు అడిగిన వెంటనే స్పందించి ఆయన పార్టీ నాయకుల ద్వారా ఆలయ నిర్మాణ కర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ యమాద లింగస్వామి,మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్,ఎంపిటిసి వల్లపు శ్రీనివాస్ రెడ్డి,ఎదులూరు ఎంపీటీసీ భవాని ,మాజీ ఎంపిటిసి వెంకట నర్సు ,కట్టంగూర్ టౌన్ అధ్యక్షులు చెరుకు యాదగిరి ,జిల్లా యూత్ నాయకులు రెడ్డి పెల్లి వీరస్వామి, ఎరుకల లక్ష్మీనారాయణ ,ఈదులూరు గ్రామ శాఖ అధ్యక్షులు మారగోని వెంకటయ్య ,అక్కనపెల్లి అయ్యప్ప ,దాసరి లక్ష్మయ్య గుండు అంజయ్య, గద్దపాటి లక్ష్మయ్య ,నరసింహ ,యాదగిరి ,శ్రీనివాసు ,చింత లక్ష్మణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:

పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.
జాతీయ ఐక్యత, సమగ్రత:
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాదం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానికి వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.